ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కరీంనగర్

జిల్లా వార్తలు

5


ఆదివారం 12 అక్టోబరు 2025

రైతుల పక్షపాతి ప్రధాని నరేంద్రమోదీ
- కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

7

రైతు ఆదాయం పెంచేందుకు కిసాన్ గ్రామీణ మేళా
- కిసాన్ జాగరణ్ అధ్యక్షుడు పి సుగుణాకర్‌రావు

- నేడు ఏఐసీసీ, పీసీసీ పరిశీలకుల రాక
- నాలుగు రోజులపాటు అభిప్రాయ సేకరణ
- అధిష్ఠానానికి ఆరు పేర్లతో ప్రతిపాదన



డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల నియామకాలపై దృష్టి సారించింది. ఈ నెలాఖరులోగానే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్న అధి ష్ఠానం ఇప్పటికే అందుకోసం పరిశీల కులను నియమించింది. ఏఐసీసీ కర్నాటకకు చెందిన ఎమ్మెల్యే మన్నె శ్రీనివాస్‌ను జిల్లా పరిశీలకుడిగా నియమించగా టీపీసీసీ కరీంనగర్ కార్పొరేషన్ పరిశీల కుడిగా ఎంపీ చలిమెల కిరణ్‌కుమార్ రెడ్డిని జిల్లా పరిశీలకురాలిగా ఆత్రం సుగుణను నియమించింది. ఈ పరిశీలకులు ఆదివారం సాయంత్రానికి జిల్లాకు చేరుకొని నాలుగురోజుల పాటు వివిధ ప్రాంతాల్లో పర్యటించడమే కా కుండా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలో కార్య కర్తలు, నాయకుల అభిప్రాయాలను సేకరిస్తా రు. కార్యకర్తలు, నేతల నుంచి మ ద్దతు వచ్చిన ఆరు పేర్లతో వారు అధిష్ఠా నానికి ప్రతిపాదనలు పంపిస్తారని సమా చారం. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడితోపాటు కాంగ్రెస్ నగర అధ్యక్షుడిని నియమించ ను న్నారు. అన్ని మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని పట్టణాల కమిటీలను జిల్లాస్థాయి కమిటీలుగా పార్టీ భావిస్తున్నది. ఈ నేప థ్యంలో కరీంనగర్ డీసీసీతోపాటు కాంగ్రెస్ నగర కమిటీకి కూడా అధ్యక్షులను నియమించనున్నారు.

● పోటాపోటీ

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నగర అధ్య క్షుడిగా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి వ్యవహ రిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటాపోటీ వాతావరణం నెలకొన్నది. ప్రస్తుతం కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా ఉన్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి సుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ పదవులు పొందిన వారు అధ్యక్ష పదవిని ఆశించవద్దనే నిబంధనలు ఏమీ లేని నేపథ్యంలో ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తూ రేసులో ఉన్నారు. ఆయనతోపాటు కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి పోటీచేసి పరాజయం పాలైన వెలిచాల రాజేందర్‌రావు, రాహుల్‌గాంధీ టీంలో సభ్యుడిగా ఉన్న రుద్ర సంతోష్‌కుమార్, టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కాంగ్రెస్ జిల్లా వర్కి ంగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆకారపు భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు.

● ఎవరికి వారుగా ఆశావహుల ప్రయత్నాలు

ఆశావులు ఇప్పటికే మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీదర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కు మార్‌తోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలిసి తమకు అనుకూలంగా సిఫారసు చేయాలని కోరారు. వారి మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నించడంతో సరిపెట్టుకోకుండా జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల నేతలను కలిసి పరిశీలకులు వచ్చినపుడు కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి తమ పేరును సూచించాలని కోరుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ నగర అధ్యక్ష పదవికి వీరిలో నుంచే ప్రతిపాదనలు వచ్చే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రధానంగా వైద్యుల అంజన్‌కుమార్ పేరు ఈ పదవికి పరిశీలనకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేందర్‌రావుకు ఉన్నాయని, ఆయనను డీసీసీ అధ్యక్షుడిగానే కాకుండా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా

(మిగతా 8వ పేజీలో)

వైద్య రంగంలో టెక్నాలజీ పెరిగినా మానవీయ స్పృహ అవసరం

సుభాష్‌నగర్, అక్టోబరు 11 (ఆంధ్ర జ్యోతి): వైద్యరంగంలో టెక్నాలజీ పెరిగినా మానవీయ స్పృహ కూడా అవసరమని సీనియర్ ఫిజీషియన్లు అన్నా రు. కరీంనగర్‌లో తెలంగాణ ఫిజీషియన్స్ రాష్ట్ర 9వ సదస్సు వీ కన్వేన్షన్‌లో శనివారం ప్రా రంభమైంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైద్య రంగంలో టెక్నాలజీ, మానవీయ స్పృహను సమతుల్యం చేయాలన్నదే ఈ సదస్సు థీమ్ అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసమే డాక్టర్లు ఉన్నారని, నిత్యం కొత్త విష యాలను తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. వైద్య వృత్తిలోకి వచ్చిన వారం దరూ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని, ఇటువంటి సదస్సుల ద్వారా కొత్త విష యాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు ఎంవీ రావు, రాజారావు, శ్రీనివాస్‌కుమార్, గోపాల కృష్ణ గోఖలే, నర్సింహులు, వసంత్‌కుమార్, నాగార్జున మాటూరి ప్రసగించారు. పీజీ వైద్య విద్యార్థుల కోసం వర్క్‌షాప్, క్విజ్ ప్రోగ్రామ్స్, పేపర్ ప్రజం టేషన్ వంటి కార్య క్రమాలు నిర్వ హించారు. సదస్సు ఆర్గనై జింగ్ చైర్మెన్ డాక్టర్ వి తిరుపతిరావు, కార్యదర్శి విజయ్ మోహన్‌రెడ్డి, ట్రెజరర్ చైతన్య, రఘురామన్, సురేష్, వెంకట్‌రెడ్డి, వెంక టేశ్వర్లు, ప్రశాంతి పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వైద్యులు



పాల్గొన్న డాక్టర్లు

టెక్నాలజీని మానవీయ కోణంలో వాడాలి

-డాక్టర్ రాజారావు, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్



వైద్య రంగంలో టెక్నాలజీ పెరిగింది. టెక్నాలజీ పెరిగినా హ్యూమన్ టచ్ తగ్గకూడదు. టెక్నాలజీని మానవ సంబంధం కోసం పెంపొందించాలి. టెక్నాలజీని మానవీయ కోణంలో చికిత్సకు ఉపయోగించాలి. 1990కి ముందు డాక్టర్ తన అనుభవంతో పేషంట్‌కు చికిత్స అందించేవాడు. ఎందుకంటే నాడు రోగితో డాక్టర్‌కు ఒక మంచి అబినాభావ సంబంధం ఉండేది. 1990 నుంచి ఆ పరిస్థితి లేకుండా పోయింది. టెక్నాలజీ రోజురోజుకు పెరుగుతోంది. దీంతో గతంలో ఉన్న పేషంట్ డాక్టర్ రిలేషన్‌షిప్ లేకుండా పోయింది. మానవీయ సంబంధంతో పేషంట్‌కు వైద్యం అందించాలి.

డెంగ్యూ బాధితుల్లో హెచ్‌ఎల్‌హెచ్

- డాక్టర్ ఎంవీ రావు, యశోద హాస్పిటల్, హైదరాబాద్



ఈ మధ్య కాలంలో డెంగ్యూ బాధితుల్లో హెచ్‌ఎల్‌హెచ్(హిమో ఫాగో సైటిక్ లింపో హిస్ట్రో సైటిసిస్) కనిపిస్తుంది. దీంతో యాంటీబాడీస్ కంట్రోల్ లేకుండా అభివృద్ధి చెందుతున్నాయి. పేషంట్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఇది డెంగ్యూ పేషంట్ల అందరిలో ఉండదు. తీవ్రమైన జ్వరం కీళ్ల నొప్పులు, నోటివాపు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే హెచ్ ఎల్‌హెచ్ నిర్ధారణ పరీక్షలు చేయాలి. అది నిర్ధారణ అయితే చికిత్స ప్రారం భించాలి. చివరిదశలో అవసరమైతే స్టెరాయిడ్స్ ఇవ్వాల్సి ఉంటుంది. అది కూడా పేషంట్ కండిషన్‌ను పరిశీలిస్తు ఇవ్వాలి. దీనిపై పూర్తిగా అవగాహన ఉండాలి.

ప్రభుత్వాస్పత్రుల్లో రుమటాలజీ సేవలు ప్రారంభించాలి

- డాక్టర్ నర్సింహులు, ఫిజీషియన్ డాక్టర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు



గతంతో పోలిస్తే రుమటాలజీ కేసుల సంఖ్య పెరుగుతోంది. దీనికి సంబంధించి నిమ్స్‌లో మాత్రమే వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇతర ఏ ప్రభుత్వాస్పత్రుల్లోనూ లేవు. రుమటాలజీ పదివేల మందిలో ఒకరికి వస్తుంది. దీంతో బాడీలో ఇమ్యూనేషన్ బ్యాలెన్స్ తప్పిపోతోంది. చేతులపై మచ్చలు, కీళ్ల నొప్పులు, హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. జ్వరం, దద్దుర్లు, అలసట, వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఉద్యోగుల హక్కులు యాజమాన్యం పెట్టిన భిక్ష కాదు

భగత్‌నగర్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు హక్కులు యాజమాన్యం పెట్టిన భిక్ష కాదని ఎల్‌ఐసీ జోనల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ అన్నారు. శనివారం నగరంలో కరీంనగర్ డివిజన్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ 29వ మహా సభలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్లాటినం జూబ్లి జరుపు కుంటున్న ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నో మైలు రాళ్లు అధిగమించి ఉద్యోగుల హక్కులు సాధిం చిందన్నారు. 2004 నుంచి సర్వీస్ టాక్స్‌కు వ్యతిరేకంగా చేసిన పోరాట ఫలితంగా ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీని ఎత్తివేశారన్నారు. అతి త్వరలో ఎల్‌ఐఈలో అసిస్టెంట్ల నియామకం జరుగుతుందన్నారు. పోరాటాల ద్వారా మాత్రమే ఫలితాలు సాధిస్తామని, దానికి సభ్యులంతా సిద్ధంగా ఉండాలన్నారు. 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. సమావేశంలో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి వామన్‌రావు, సీనియర్ డివిజనల్ మేనేజర్ శివనాగప్రసాద్, జోనల్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, శ్రీనివాసన్, సోమశేఖర్, రవీందర్, కమలాకర్, బుచ్చయ్య, ము కుందరెడ్డి, రమేష్, లక్ష్మీకాంతం, సూర్యకళ, బసవేశ్వర, అనుపమ, శ్రీలత పాల్గొన్నారు.

సంఘటిత పోరాటాలతో హక్కుల సాధన

సుభాష్‌నగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సంఘటిత పోరాటాలతో హక్కులను సాధించుకోవచ్చని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని టీఎన్జీవోస్ భవన్‌లో సోషల్ వెల్ఫేర్ మినీస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు దయనీయస్థితిలో ఉన్నారన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ పిల్లల వివాహాలు, అప్పులు, అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నెలకు 700 కోట్ల రూపాయలు ఉద్యోగుల సంక్షేమం కోసం కేటాయిస్తున్నట్లు చెబుతోందని, ఆ నిధుల నుంచైనా అత్యవసర చికిత్స పొందుతున్న ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన వారికి చెల్లింపులు చేయాలన్నారు. ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ మినీస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ మినీస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూడ ప్రభాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి అరవింద్‌సింగ్, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, కోశాధికారి జీవన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపత్‌కుమార్, మహిళా విభాగం రాష్ట్ర అసోసియేట్ లత, రాజీవ్‌రాజు, గోపాల్, రహీమొద్దీన్, హన్మంతరావు, సత్యనారాయణ, వెంకటప్రసాద్, అస్లాం, హైమావతి పాల్గొన్నారు.



కార్యవర్గానికి నియామక పత్రాలను అందిస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి

పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు

కరీంనగర్ క్రైం, అక్టోబర్ 11 (ఆంధ్రజ్యోతి): కమిషనరేట్ పరిధిలో శని వారం రాత్రి పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు, ప్రత్యేకంగా శిక్షణ పొందిన డ్రగ్ డిటెక్టివ్ డాగ్ లియోతో అనుమానాస్పద ప్రాంతాలు, వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ వెంకటస్వామి మాట్లాడుతూ.. పోలీస్ కమిషనరేట్ పరిధిలో చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

మద్యం దుకాణాలకు 109 దరఖాస్తులు

కరీంనగర్ క్రైమ్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 94 వైన్‌షాపులకు ఇప్పటివరకు 109 దరఖాస్తులు వచ్చాయని ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి శ్రీనివాస్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం 32 దరఖాస్తులు అందాయన్నారు. ఈనెల 18 వరకు చివరి గడువు ఉందని తెలిపారు.

పదేళ్లు మోసం చేసి బాకీ కార్డులు పంచుతారా..

- బీఆర్‌ఎస్ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- సుడా చైర్మన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను మోసం చేసిన బీఆర్‌ఎస్ నాయకులు ఇప్పుడు బాకీ కార్డులు పంచుతున్నారని సుడా చైర్మన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి విమర్శించారు. ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నగరంలోని అంబేద్కర్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ చేసిన మోసాల వివరాలు ఉన్న కార్డులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినందుకు బీఆర్‌ఎస్ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తామని మోసం చేశారని, ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, రైతు రుణమాఫీలు అమలు చేయకుండా మోసం చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొరివి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్య, యనమల మంజుల, ఆమెర్, దండి రవీందర్, తంగెళ్ల కిరణ్, అస్తాపురం రమేష్, నెల్లి నరేష్, మేరాజ్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, అస్తపురం తిరుమల, జూపాక సుదర్శన్, కీర్తి కుమార్, కొట్టే ప్రభాకర్, మహమ్మద్ బారీ, బషీర్, ఖలీల్, తోట అంజయ్య, నదీమ్ పాల్గొన్నారు.



అంబేద్కర్‌నగర్‌లో మహిళలకు కార్డులు పంచుతున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

ప్రమాదకరంగా కోనో కార్పస్ చెట్లు

- ఏపుగా పెరుగుతున్న మొక్కలు
- తొలగించాలంటూ ఫిర్యాదులు
- పట్టించుకోని అధికారులు

కరీంనగర్ టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నగర సుందరీకరణలో భాగంగా ప్రధాన రహదారుల డివైడర్ల మధ్య నాటిన కోనో కార్పస్ చెట్లు ప్రమాదకరంగా మారాయి. సిరిసిల్ల, జగిత్యాల, మంచిర్యాల, గోదావరిఖని, హైదరాబాద్, రాజీవ్ రహదారి డివైడర్ల మధ్యలో కోనో కార్పస్ చెట్లు నాటారు. అవి ఏపుగా పెరిగాయి. కోనో కార్పస్ చెట్లతో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని పట్టణాలు, నగరాల్లో ఈ చెట్లను పూర్తిగా తొలగించగా, కరీంనగర్‌లో మాత్రం ఇప్పటికీ పెంచుతున్నారు. చెట్లు ఏపుగా పెరుగడంతో రోడ్డు మధ్యలోని వాటి నీడ రోడ్డుపై పడుతోంది. దీంతో వాహనదారులకు రోడ్డు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. నగరపాలక సంస్థ పరిధిలోని ఈ చెట్లను మున్సిపల్ అధికారులు సుందరీకరణ పనుల్లో భాగంగా కొన్ని చోట్ల కొట్టేస్తున్నారు. వాణిజ్య, వ్యాపార సంస్థలు ఉన్న ప్రాంతాల్లోని చెట్ల ను మాత్రమే తొలగిస్తూ దుకా ణాలు లేని చోట తొలగించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కరీంనగర్ సివిల్ హాస్పిటల్ చౌరస్తా నుంచి మంచిర్యాల రోడ్డులో సుబాష్ నగర్ ప్రాంతం లో డివైడర్ల మధ్య కోనో కార్పస్ చెట్లు ఏపుగా పెరిగాయి. వాటి నీడపడి సరిగా కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయి. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. చెట్లను తొలగించాలంటూ పలు మార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు డివైడర్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న కోనో కార్పస్ లాంటి ఏపుగా పెరిగే చెట్లను తొలగించి, ఆకర్షణీయంగా, అందంగా, స్వచ్ఛమైన గాలిని వదిలే మొక్కలు, పూల మొక్కలను పెంచాలని నగర వాసులు కోరుతున్నారు.



రోడ్డు డివైడర్ల మధ్యలో ఉన్న కోనోకార్పస్ చెట్లు

14న బంద్‌కు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు

గణేశ్‌నగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా 14న నిర్వహించే తెలంగాణ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రాజు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల పై అగ్రవర్ణాల నాయకులు కక్ష కట్టి బీసీ రిజర్వేషన్లను రాకుండా అడ్డుకుంటున్నారు. బీసీల్లో చైతన్యం వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ ఒక్క బీసీ కూడా అగ్రవర్ణాల నాయకులకు ఓట్లు వేయరన్నారు.

ఇసుకను తరలిస్తున్న వాహనాలు సీజ్

● ఇద్దరి రిమాండ్

ఎల్లారెడ్డిపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం పదిర, బండలింగంపల్లి గ్రామాల శివారులోని మానేరు వాగునుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశామని ఎస్ఐ రాహుల్‌రెడ్డి శనివారం తెలిపారు. మండలంలోని పదిర, సిద్ధిపేట జిల్లా దుబ్బాక గ్రామాలకు చెందిన రవాణాదారులు బొడ్డు మధు, మడవేని రాజులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు. పదిర, బండలింగంపల్లి గ్రామాల శివారులోని మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా రాజు ట్రాక్టర్, మధు ట్రాలీఆటోల్లో ఇసుకను రవాణా చేస్తున్నక్రమంలో పట్టుకున్నామని చెప్పారు. వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. రాజు, మధును న్యాయస్థానంలో హాజరుపర్చగా న్యాయమూర్తి 14రోజుల పాటు రిమాండ్‌కు పంపించారన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కరీంనగర్ క్రైమ్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చేగుర్తి వాగు నుంచి సామునపల్లి బాబు ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.

చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి, పూర్వ ప్రాథ మిక విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందు లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారు లకు ఒక పూట సంపూర్ణ భోజనం అందించడమే కాకుండా.. వారిలో తలెత్తే పోషకాహార లోపాన్ని పారదోలేందుకు కృషి చేస్తోంది. ఇందుకోసం సిబ్బం ది 'పంచ సూత్రాలు' అమలు చేస్తున్నారు. అధికారు లు ప్రస్తుతం ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించారు.

- గణేశ్‌నగర్ (ఆంధ్రజ్యోతి)



చిన్నారుల ఎదుగుదలకు పంచ సూత్రాలు

అంగన్‌వాడీల్లో ప్రత్యేక కార్యాచరణ అమలు

1 పూర్వ ప్రాథమిక విద్యా బోధన

జిల్లాలో 777 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసు గల చిన్నారులు 32,914 మంది ఉన్నారు. వీరందరూ ప్రతిరోజు పౌష్టికాహారం పొందుతున్నారు. ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను సిబ్బంది నేర్పిస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు సైతం.. పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తున్నారు. అప్పుడే పుట్టే బిడ్డలు, నవజాత శిశువులు ఆరోగ్యంగా ఉంటారని సూచిస్తున్నారు.

2 పౌష్టికాహారం...

చిన్నారుల్లో తలెత్తే అనారోగ్య సమస్యలు, ఎదుగుదలలో లోపాలు పోషకాహార లేమి వల్లే వస్తున్నాయి. బాల్యంలో సరైన ఆహారాన్ని అందించ కపోతే ఎదురయ్యే ఇబ్బందులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. పిల్లల కోసం ఇళ్లలోనే స్వయంగా బలవర్ధక ఆహా రాన్ని ఎలా తయారు చేయాలో ప్రదర్శనల్లో తెలియచెబుతున్నారు. పల్లి పట్టీలు, నువ్వుల లడ్డూలు, రాగి జావ వంటివి తినిపించాలని సూచిస్తున్నారు.

3 రక్తహీనత నివారణ...

పేదరికంతో సరైన పౌష్టికా హారం తినిపించకపోవడం వల్ల చిన్నారుల్లో రక్తహీనత, తీవ్ర పోషణ లోపం తలెత్తుతోందని గుర్తించారు. ఈ సమస్య ఎదుర్కొంటున్న చిన్నారులకు అదనంగా పౌష్టికాహారం అందిస్తున్నారు. బాలామృతం ప్లస్ ఇస్తున్నారు. వీటివల్ల పిల్లల ఎదుగుదల మెరుగుపడడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు.

4 శుభ్రతకు ప్రాధాన్యం

చేతి వేళ్లు నోట్లో పెట్టుకోవడం, అపరిశుభ్రత కారణంగా చిన్నారులు తరచూ వ్యాధుల బారినపడుతున్నారు. శుభ్రత పాటించేలా కేంద్రాల్లో ప్రత్యేక పాఠాన్ని బోధిస్తున్నారు. చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలి? దీనివల్ల కలిగే ప్రయోజనాలను పాట రూపంలో బాలలకు వివరిస్తున్నారు. తల్లి దండ్రులకు ఈ అంశం గురించి తెలియజేస్తున్నారు.

5 వెయ్యి రోజుల ప్రణాళిక...

జిల్లాలో పోషణ లోపం గల చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. గర్భిణీగా ఉన్న సమయం నుంచి పుట్టిన బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు, అంటే వెయ్యి రోజుల పాటు దీన్ని కొనసాగిస్తున్నారు. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారాన్ని అందిస్తూ, ఆరోగ్య సంరక్షణకు సూచనలిస్తున్నారు.

అంతర్రాష్ట్ర సైబర్ నేరస్థుడి అరెస్ట్

● సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి



సైబర్ నేరస్థుడి అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): క్రెడిట్‌కార్డు యాక్టివేషన్ పేరుతో వాట్సాప్‌కు ఏపీకే లింక్ షేర్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠాలోని హైదరాబాద్ బోయిన్‌పల్లికి చెందిన అబ్దుల్ రషీద్‌ను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సిరిసిల్ల డీఎస్పీ కె చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. డీఎస్పీ తెలిపినవివరాల ప్రకారం.. ఈ సైబర్‌ముఠాలో నిందితులైన హైదరాబాద్‌కు చెందిన మహ్మద్‌ఖలీం, జార్ఖండ్‌కు చెందిన అంకిత్ కుమార్‌ను ఇటీవలే అరెస్టు చేశామన్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన సురేష్‌కుమార్ అనేవ్యక్తి ఈసైబర్‌నేరస్థుల చేతిలో మోసపోయాడని, అతడి ఫిర్యాదు మేరకు సిరిసిల్లలో సైబర్‌ముఠాపై కేసు నమోదైందన్నారు. అంతర్ రాష్ట్ర సైబర్ నిందుతుడిని పట్టుకోవడంలో కృషి చేసిన సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ బృందాన్ని ప్రత్యేకంగా డీఎస్పీ అభినందించారు.

టెక్స్ టైల్ పార్కులో అగ్ని ప్రమాదం

తంగళ్లపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి టెక్స్‌టైల్స్ పార్కులో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. టెక్స్‌టైల్స్ పార్కులోని కళ్యాడపు సుభాష్‌కు చెందిన పరిశ్రమలో షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడేఉన్న కార్మికులు గమనించి మంటలను ఆర్పివేశారు. అగ్నిమాపకశాఖకు సమాచారం అందడంతో వెంటనే అక్కడికి చేరుకొని మంటలు వ్యాప్తిచెందకుండా చర్యలను చేపట్టారు. పోలీసులు ప్రమాదపరిస్థితి పర్యవేక్షించారు. సుమారు రూ.20వేల వరకు ఆస్తి నష్టం వాటినట్లు యజమాని సుభాష్ తెలిపారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

● అప్పుల బాధతో పురుగుల మందు తాగిన వైనం



శ్రీనివాస్(ఫైల్)

సైదాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని గుజ్జులపల్లి గ్రామానికిచెందిన పూదరి శ్రీనివాస్(40) అనేరైతు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ తనకున్న మూడెకరాల భూమితోపాటు మరో రెండుఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. రెండు మూడేళ్లుగా వేసిన పత్తి, మక్క, వరిపంట దిగు బడులు సక్రమంగా రాక అప్పు రూ.10లక్షలకు పైగా పెరిగిపోయింది. అప్పులు పెరిగాయనే మనస్థాపంతో శ్రీనివాస్ ఈనెల 9న తన వ్యవసాయ బావివద్ద పురుగుల మందు తాగాడు. గమనిం చిన తోటి రైతులు కుటుంబసభ్యులకు ఫోన్‌ద్వారా తెలియజేసి శ్రీనివాస్‌ను హుజూరాబాద్ ప్రభుత్వఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం జమ్మికుంటలోని ఓ ప్రైవేటు ఆస్ప త్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో అక్కడినుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వారు తెలిపారు. మృతుడు శ్రీనివాస్ భార్య శ్రీమతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో ముగ్గురి బలవన్మరణం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు యువకులు వివిధ కారణాలతో బలవన్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే..

ఆర్థిక ఇబ్బందులతో ఒకరు..

శంకరపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మద్యానికి బానిసై గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కనకం రవి(43) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. అప్పు తీసుకున్న దగ్గర వాయిదాలు కట్టలేక మనస్థాపానికి గురై ఈనెల2న గడ్డిమందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే రవిని వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. మృతుడు రవి భార్య కనకం స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

ఉరి వేసుకుని యువకుడు..



సునీల్(ఫైల్)

మల్యాల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలం బల్వం తాపూర్‌కు చెందిన తైదల సునీల్(23) అనే యువకుడు శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు. సునీల్ డీజే ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం వేకువజామున పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకోవడంతో తండ్రి లక్ష్మి రాజం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి సెల్‌ఫోన్ కాల్‌డాటా పరిశీలించగా ఓ మహిళ సెల్‌ఫోన్ నుంచి పలుమార్లు ఫోన్‌కాల్స్ ఉన్నాయని, తన కుమారుడి మృతికి సదరు మహిళే కారణమంటూ సునీల్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మద్యానికి బానిసై ఒకరు..

కరీంనగర్ క్రైమ్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం చెర్లబూత్కూర్ గ్రామంలో చెందిన తుమ్మ అజయ్ కుమార్ (34) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. భార్యనుంచి విడాకులు తీసుకొని, ఇంటివద్దనే ఉంటూ మద్యానికి బానిసయ్యాడని, జీవితంపై విరక్తిచెంది శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకున్నాడని పేర్కొన్నారు. అజయ్‌కుమార్ తండ్రి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఈతకు వెళ్లి వ్యక్తి మృతి



రాజు(ఫైల్)

తంగళ్లపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మానేరు వాగులో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన తంగళ్లపల్లి మండలం కస్బేకట్కూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన లాల రాజు(45) అనేవ్యక్తి ఉదయం 11 గంటల ప్రాంతంలో గ్రామశివారులో మానేరు వాగులోని చెక్‌డ్యామ్ వద్దకు సరదాగా ఈతకు కొట్టేందుకు వేళ్లగా ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. రాజు చాలా సేపయినా నీటిలోనుంచి బయటకు రాకపోవడంతో అనుమానించిన గ్రామస్థులు గాలింపు చేపట్టగా శవమై కనిపించాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య రజిత, కొడుకులు వేణు, విష్ణు ఉన్నారు.

యువకుడి హత్యకేసులో నిందితుల అరెస్ట్

● హత్యకు ఉపయోగించిన మారణాయుధాలు, బైక్‌ల స్వాధీనం ● రిమాండ్‌కు తరలింపు



నిందితులను అరెస్ట్ చూపిస్తున్న పోలీసులు

రామగిరి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సెంటినరీకాలనీలో సంచలనం సృష్టించిన యువకుడి హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణంలోని సీటూ 200 క్వార్టర్‌లోని మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట న్యూమారేడుపాక పోతనకాలనీకి చెందిన కోట చిరంజీవి(36)అనేవ్యక్తి దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. శనివారం ఉదయం పెంచికల్‌పేట్ ఎక్స్‌రోడ్‌వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ రమేష్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మృతుడు చిరంజీవి పోతన కాలనీలో మీ సేవా సెంటర్ నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. సంధ్యారాణి మీసేవకు వెళ్లినప్పుడు చిరంజీవిని కలిసింది. అప్పటినుంచి చిరంజీవి ఆమెతో మాట్లాడుతూ మెసేజ్ చేసేవాడు. నువ్వు అంటే ఇష్టమని నీతో ఉంటానని చెబుతూ ఒప్పుకోకపోతే చంపుతానని బెదిరింపులకు గురి చేశాడని, దీంతో నిందితురాలు భయపడి అతనితో తరుచూ మాట్లాడేదని పేర్కొన్నారు. కొంతకాలం తర్వాత చిరంజీవితో దూరంగా ఉంటూ మాట్లాడకపోవడంతో నిందితురాలితోపాటు భర్తను చంపుతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. వేధింపులు భరించకలేక భర్తకు తెలుపగా నెలరోజుల క్రితం గ్రామంలో పంచాయతీ నిర్వహించినా చిరంజీవిలో మార్పురాలేదు. పంచాయతీ పెట్టిస్తావా అంటూ వేధింపులు ఎక్కువ చేసినట్లు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం సెంటినరీకాలనీలోని మహిళా సమాఖ్య కార్యాలయం వద్దకు వచ్చిన చిరంజీవి సంధ్యారాణితో గొడవకు దిగాడు. దీంతో ఆమె భర్తకు సమాచారం అందించింది. దీంతో భర్త పొలవేన కుమార్‌తోపాటు సంధ్యారాణి తండ్రి అనవేన మల్లయ్య, సోదరుడు అనవేన నరేష్, బంధువు పిడుగు చందు మహిళా కార్యాలయం వద్దకు చేరుకున్నారు. చిరంజీవిని బయటకు తీసుకువచ్చి చంపాలనే ఉద్దేశ్యంతో సోదరుడు, బంధువు చిరంజీవిని పట్టుకోగా నిందితురాలి తండ్రి ఇనుపరాడు, కత్తితో తలపై బలంగా కొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందాడు.

హత్య కేసులో ఐదుగురు నిందితులతోపాటు హత్యకు ఉపయోగించిన మూడు బైక్‌లు, వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. సమావేశంలో మంథని, గోదావరిఖని సీఐ రాజు, ప్రసాద్‌రావు, రామగిరి, ముత్తారం ఎస్ఐలు శ్రీనివాస్, ప్రసాద్, దివ్య పాల్గొన్నారు.

కాచాపూర్‌లో కొండచిలువ కలకలం

శంకరపట్నం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాచాపూర్‌లో శుక్రవారం అర్ధరాత్రి రోడ్డుపైకి కొండచిలువ రావడంతో కాలనీవాసులు ఆందోళనకు గురయ్యారు. కాచాపూర్ గ్రామంలోని కుమ్మరివాడలో సీసీరోడ్డుపై కొండచిలువ గమనించిన ఓ యువకుడు చుట్టుపక్కల వాళ్లను అప్రమత్తం చేశాడు. అనంతరం అది పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లిపోయింది.

స్వగ్రామం చేరిన మృతదేహం

గంభీరావుపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్‌కు చెందిన దోమకొండ శ్రీకాంత్(26) ఈనెల7న గల్ఫ్‌లో మృతిచెందగా శనివారం మృతదేహం స్వగ్రామానికి చేరింది. 6 నెలలక్రితం బతుకు దెరువు కోసం శ్రీకాంత్ దుబాయి వెళ్లాడు. ఈనెల4న జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాంత్ తీవ్రంగా గాయపడగా, చికిత్సపొందుతూ 7న మృతిచెందాడు. 5రోజుల తరువాత శ్రీకాంత్ మృతదేహం స్వగ్రామం ముస్తాఫనగర్‌కు చేరడంతో వారి బంధువుల రోదనలు మిన్నంటాయి.

ప్రమాదవశాత్తు నీట మునిగి వాటర్‌మెన్ మృతి

గంభీరావుపేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువులో శనివారం నీట మునిగి పంచాయతీ వాటర్‌మెన్(మల్టీపర్పస్‌వర్కర్) తుమ్మల రమేష్(43) మృతిచెందాడు. వెంకటాద్రి చెరువులో కింది భాగంలోఉన్న మంచినీళ్ల బావివద్దకు వెళుతుండగా, రమేష్ నీటమునిగి మృతిచెందాడు. పోలీస్‌లు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రమేష్ పదేళ్లుగా గ్రామపంచాయతీలో మంచినీటి సరఫ రాకు సంబంధించి మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. మంచినీళ్ల బావివద్ద ఉన్న మోటర్ ఇటీవల కాలిపోయింది. ఈయేడు వర్షాలు సమృద్ధిగా కురవడంతో మంచినీళ్ల బావి చెరువులో మునిగిపోయింది. దీంతో తెప్ప సహాయంతో శుక్రవారం మంచినీళ్ల బావి వద్దకు వెళ్లి మోటర్‌ను రిపేర్ చేసి తిరిగి బిగించి వచ్చారు.

మరుసటిరోజు శనివారం మంచినీళ్లు రాకపోవడంతో గ్రామపంచా యతీ ఫిట్టర్ నవాబ్, వాటర్‌మెన్ రమేష్ తెప్పపై మంచినీళ్ల బావి వద్దకు బయ ల్దేరారు. మధ్యలో రమేష్ ఉన్నట్టుండి తెప్పనుంచి జారినీట మునిగిపోయాడు. గమ నించిన ఫిట్టర్ కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. రమేష్ నీటమునిగి మృతి చెందాడు. గజ ఈతగాళ్ల సహాయంతో రమేష్ మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. ఇదిలా ఉండగా విద్యుత్‌షాక్ తగిలి రమేష్ మృతిచెంది ఉండవచ్చనే అను మానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మృతుడి భార్య లత ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్లఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులు ఉన్నారు.

గురుకుల కళాశాలలో విద్యార్థికి పాముకాటు

సుల్తానాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణశివారులోని సాంఘిక సంక్షేమశాఖ బాలురగురుకుల కళాశాలలో ఓ విద్యార్థిని పాము కాటువేసిన ఉదంతం చోటుచేసుకుంది. శుక్రవారంరాత్రి విద్యార్థులు భోజనాలు చేసిన అనంతరం ఆడుకుంటుండగా ఇంటర్ మొదటిసంవత్సరం విద్యార్థి చందన్‌చరణ్ మూత్రవిసర్జనకు వెళ్లగా అతడిని పాటు కాటువేసినట్లుగా గుర్తించారు. విద్యార్థి వెంటనే కళాశాల అధ్యాపకులుగా తెలుపగా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం విద్యార్థి చందన్‌ను మెరుగైన చికిత్సకోసం కరీంనగర్ తరలించారు. విద్యార్థికి ఎలాంటి ప్రాణా పాయం లేదని డాక్టర్లు వివరించారు. వెంటనే బాధిత విద్యార్థి తల్లితండ్రులను పిలిపించి విషయాన్ని వారికితెలిపారు. విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో తల్లిదండ్రులకు విద్యార్థిని అప్పగించినట్లు తెలిసింది.

గోదావరిలో స్నానం చేస్తే సర్వపాపాలు తొలగిపోతాయి

● నవ నారసింహ క్షేత్రాల్లో ధర్మపురి ఒకటి ● ఆధ్యాత్మిక వేత్త, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వర్‌రావు



ధర్మపురిలో ప్రవచనాలు చేస్తున్న ఆధ్యాత్మిక వేత్త, ప్రవచనకర్త చాగంటి కోటేశ్వర్‌రావు

ధర్మపురి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గోదావరిలో స్నానం ఆచరిస్తే సర్వ పాపాలు తొలగి పునీతులవుతారని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచన కర్త చాగంటి కోటేశ్వర్‌రావు అన్నారు. ధర్మపురి క్షేత్రంలోశ్రీ మఠం స్థలంలో నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వర్‌రావు భక్తులను ద్దేశించి ప్రవచనాలు చేశారు. అనంతరం చాగంటి కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ నవనారసింహ క్షేత్రాల్లో ధర్మపురి ఒకటన్నారు. ధర్మపురి పుణ్యక్షేత్రానికి చాలా ప్రాశస్త్యం ఉందని ఆయన తెలిపారు. గోదావరి నది ఆరంభం నుంచి సముద్ర తీరంలో కలిసే వరకు నదీ తీరాన గల గ్రామాలకు ఎంతో పవిత్రత ఉందన్నారు. ధర్మపురి క్షేత్రం ఎంతో గొప్పదని తెలిపారు. ధర్మపురి పుణ్యక్షేత్రంలో మొట్ట మొదటి మెట్ల మీద కాలు పెడితే సకల విజయాలు చేకూరుతాయన్నారు. ధర్మపురి క్షేత్రాన్ని దర్శిస్తే యమపురి ఉండదని ఆయన తెలిపారు. ఇక్కడ యమ ధర్మరాజును దర్శిస్తే పుణ్య ప్రాప్తి కలుగుతుందన్నారు. ధర్మపురి క్షేత్ర మహత్యం, శేషప్ప కవి గురించి ఆయన ప్రస్తావించారు. నరసింహ శతకంలోని పద్యాలు స్వీకరిస్తే ఎంతో సంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. రెండు గంటల పాటు చాగంటి కోటేశ్వర్‌రావు ప్రసంగించారు. అంతకు ముందు చాగంటి కోటేశ్వర్‌రావును రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో మదుసూదన్, టీపీసీసీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మాళ్ల శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ ఏరుకొండ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు, చీపిరిశెట్టి రాజేష్, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల డీఎస్పీ వెంకటరమణ పర్యవేక్షణలో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు.



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు, నాయకులు

రియల్టర్ హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్



రవిని అరెస్ట్‌ను చూపుతున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి

వేములవాడ క్రైం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రియల్టర్ సిరిగిరి రమేష్ హత్యకేసులో ప్రధాన నిందితుడైన వేములవాడ అర్బన్ పరిధిలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన చిర్రం రవిని శనివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ శేషాద్రినిరెడ్డి తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులైన ఎద్దండి వెంకటేష్, అలా వంశీలను సెప్టెంబరు 23న రిమాండ్‌కు తరలించామన్నారు. సెప్టెంబరు 19న సిరిసిల్ల పట్టణం పెద్దూరు వద్ద కారు ఆపేసి సిరిసిల్ల పట్టణం అంబేడ్కర్‌నగర్‌కు చెందిన మాజీకౌన్సిలర్, రియల్టర్ సిరిగిరి రమేష్‌ను హత్య చేసి వేములవాడ నంది కమాన్ వద్దగల నందీశ్వరటౌన్‌షిప్ వెంచర్‌లో కారులోనే మృతదేహాన్ని వదిలేసి వెళ్లారన్నారు. కేసు ఛేదనలో కృషి చేసిన టౌన్ ఎస్ఐ రామ్మోహన్ బృందాన్ని ఆమె అభినందించి రివార్డు ప్రకటించారు.

ఇసుక లారీ పట్టివేత

సిరిసిల్ల క్రైం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో ఇసుక లారీ సీజ్‌చేశారు. శుక్రవారం రాత్రి సిరిసిల్ల పట్టణంలోని రగుడు గ్రామశివారులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా సరైన అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఒక లారీని పట్టుకున్నారు. లారీ హన్మకొండకు చెందినదిగా గుర్తించారు. లారీని సీజ్‌చేసి, డ్రైవర్ కంది అంజన్నను తదుపరి చట్టపరమైన చర్యల కోసం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

విద్యుత్ సిబ్బంది సాహసం

● చెరువులో ఈదుకుంటూ వెళ్లి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



విద్యుత్‌స్తంభం వద్ద మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది నారాయణ, ముని

జగిత్యాల రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం చెరువులో శనివారం విద్యుత్ సిబ్బంది ఈదుకుంటూ వెళ్లి మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. రెండు రోజుల క్రితం విద్యుత్‌పోల్ ఇన్సులేటర్ చెడిపోవడంతో పొలాలకు విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. రైతులు ఈ సమస్యను లైన్‌మన్ దృష్టికి రైతులు తీసుకెళ్లారు. ఆయన మరమ్మతులకోసం సిబ్బందినారాయణ, మునిని పంపించారు. ఇద్దరు ఈదుకుంటూ చెరువులో ఉన్న స్తంభంవద్దకు వెళ్లి ఇన్సులేటర్‌ను సరిచేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు. చెరువులో ఈదు కుంటూ వెళ్లి విద్యుత్‌ను పునరుద్ధరించిన అసిస్టెంట్ లైన్‌మన్ నారాయణ, హెల్పర్ మునిని గ్రామస్థులు, రైతులు అభినందించారు.

రైతు ఆదాయం పెంచేందుకు కిసాన్ గ్రామీణ మేళా

- డిసెంబరు 1 నుంచి నిర్వహణ
- కిసాన్ జాగరణ్ అధ్యక్షుడు పి సుగుణాకర్‌రావు



మాట్లాడుతున్న బీజేపీ నేత పోల్సాని సుగుణాకర్‌రావు

కరీంనగర్ టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతులకు సాగులో శాస్త్రీయ, ఆధునిక పద్ధతుల గురించి తెలియజేయడానికి కరీంనగర్ జిల్లా కేంద్రంలో కిసాన్ గ్రామీణమేళాను నిర్వహిస్తున్నట్లు రైతు చైతన్య వేదిక కిసాన్ జాగరణ్ అధ్యక్షుడు పి సుగుణాకర్‌రావు తెలి పారు. శనివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2022, 2023లో కరీంనగర్‌లో కిసాన్ గ్రామీణమేళాను కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. దానికి రైతులు, ఉత్పత్తిదారులు, పారిశ్రామిక వేత్తలు, శాస్త్రవేత్తల నుంచి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. ఈసంవత్సరం డిసెంబరు 1,2,3తేదీల్లో కరీంనగర్ అంబేద్కర్ స్టేడి యంలో నిర్వహించే ఈమేళాకు కేంద్ర, రాష్ట్రమంత్రులను, ప్రజాప్రతి నిధులను, అధికారులు, ఆదర్శ రైతులను భాగస్వాములుగా చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు రైతులకు చేర్చేవిధంగా ఈమేళా ఉంటుం దని అన్నారు. రైతులకు కావలసిన యంత్రాలు, పనిముట్లు, విత్తనాలను ఈ మేళాలో డీలర్ ధరలకే విక్రయిస్తామని కొన్ని కంపెనీలు ప్రకటిం చాయన్నారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, మెదక్, నిజా మాబాద్ జిల్లాల రైతులు పాల్గొనేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. నవ నిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా కిసాన్ గ్రామీణ మేళా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కిసాన్ గ్రామీణ మేళా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యు లు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, మొలుగూరి కిశోర్, జేడీ భగవాన్, తాడూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్ కార్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నర్సింహారెడ్డి, సత్యనారాయణరావు, కుమార్, బ్రిడ్జ్ మోహన్ రాథోడ్, స్వామి, బాషబోయిన ప్రదీప్ పాల్గొన్నారు.



పద్మనగర్ మూలమలుపు వద్ద బస్సు, లారీ ఢీ(ఫైల్)



నేరెళ్ల గ్రామంలో ఉన్న ప్రమాదకరమైన మూలమలుపులు

- సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిలో 9 డేంజర్ జోన్లు
- తరచూ ప్రమాదాలు.. గాల్లో కలుస్తున్న ప్రాణాలు

మూల మలుపులు మృత్యు పిలుపులు

తంగళ్లపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిలో ఉన్న మూల మలు పులు ప్రమాదకంగా మారాయి. ఈ రహదారిలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో వాహనదారుల ప్రాణాలు అరచేతిలో పెట్టు కొని వెళ్లాల్సి వస్తోంది. తంగళ్లపల్లి మండల కేంద్రం నుంచి జిల్లా సరిహద్దు వరకు తొమ్మిది ప్రమాద కరమైన మూలమలుపులు ఉన్నాయి. అతి ప్రమాద కరంగా మండల కేంద్రంలో, నేరెళ్ల గ్రామంలో, జిల్లెల్ల శివారులో మూలమలుపులున్నాయి. కాగా ఈ మూలమలుపుల వద్ద సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపో వడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. జిల్లెల్ల గ్రామ శివారులో, జిల్లా సరిహద్దులో ఉన్న మూల మలుపుల్లో నిత్యం ప్రమాదాలు సంభవిస్తూ ఇప్పటికే మూలమలుపు వద్ద పలువురి ప్రాణాలు గాలిలో కలిశాయి. నేరెళ్ల గ్రామంలో, శివారులో అతి ప్రమాదకరమైన రెండు మూలమలుపులుండగా ఇక్కడ కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. గతం లో ఈ మూలమలుపులో ఓ లారీ ఇంటిలోకి దూసు కెళ్లి మహిళ మృతిచెందింది. శివారులోని మూల మలుపు వద్ద ఆర్టీసీ బస్సు రోడ్డు దిగి పొలాల్లోకి దూసుకువెళ్లడంతో పలువురు ప్రయాణికులు గాయ పడ్డారు. నెల క్రితం పద్మనగర్ శివారులోని మూల మలుపు వద్ద బస్సు, లారీ ఢీకొనడంతో పలువురు గాయపడ్డారు.

మూల మలుపులు తొలగించాలి..

\- కందికట్ల సాయి, డ్రైవర్, తంగళ్లపల్లి



ప్రమాదకరంగా ఉన్న నేరెళ్ల, తంగళ్లపల్లి గ్రామాల వద్ద ఉన్న మూల మలుపులు తొలగించాలి. మలుపులు తొలగించి సరిగ్గా ఏర్పాటు చేసి ప్రమాదాలు నివరించాలి. ఈ రోడ్డు గుండా వాహనం నడపాలంటేనే భయమేస్తోంది.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం..

\- ఉపేంద్రచారి, ఎస్‌ఐ తంగళ్లపల్లి



ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నుంచి చర్యలు తీసుకుంటున్నాం. ప్రమాదాలు జరగకుండా అవసరం ఉన్న చోట బారికేడ్లు ఏర్పాటు చేశాం. వాహనాల తనిఖీ చేస్తున్నాం. డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేస్తున్నాం. కొన్నిచోట్ల రేడియం స్టిక్కర్లతో ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేశా

● ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం..

సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిపై ఉన్న మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆరోపి స్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అత్యం త ప్రమాదకరమైన మూలమలుపులను గుర్తించి కనీ సం స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

దాడి ఘటనలో ఇద్దరిపై కేసు

మల్యాల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలకేంద్రానికి చెందిన తాడూరి అనిల్, సామల రవి పరస్పరం దాడి చేసుకున్న ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలి పారు. అనిల్, రవి మధ్య కొంతకాలంగా మనస్పర్ధలు ఉన్నాయని, శుక్రవారం రాత్రి అనిల్ ఇంటి వద్ద ఇరువురికి గొడవ జరిగి పరస్పరం దాడి చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో ఇద్దరికి గాయాలు కాగా ఇరు వురి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనిల్, రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

వదినపై దాడి సంఘటనలో మరిదిపై కేసు నమోదు

చందుర్తి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వదినపై దాడి చేసిన సంఘటనలో మరిదిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై రమేష్ శనివారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంకు చెందిన కొటె అనిల్ తన తల్లితో వదిన గొడవ పడుతోందని వైపర్ కర్రతో దాడి చేశాడు. దీంతో వదిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరిది కోటి అనిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కరీంనగర్ క్రైమ్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ శివారులోని ఓ ఫంక్షన్‌హాలు వద్ద పేకాట శిబిరంపై శనివారం సాయంత్రం కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పేకాటఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 66 వేల రూపాయల నగదు, ఒక కారు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రైతుల పక్షపాతి ప్రధాని నరేంద్రమోదీ

- రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ధన్‌ధాన్య కృషియోజన
- కరీంనగర్ డెయిరీకి సంపూర్ణ సహకారాన్ని అందిస్తా
- డెయిరీ పెరుగు కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి 'బండి'

కరీంనగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రైతుల పక్షపాతి అని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయమార్కెట్‌లో యూరియా ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో ధరలను పెంచకుండా ఆ మొత్తాన్ని కేంద్రమే భరిస్తూసబ్సిడీ ధరకే యూరియాను అందిస్తోందని అన్నారు. దేశంలోని 1.7కోట్లమంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేం దుకు యేటా రూ.24వేల కోట్ల నిధులతో ధన్‌ధాన్యకృషి యోజన పథ కాన్ని నేటినుంచి అమలుచేయడం శుభపరిణామమని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ శనివారం ఢిల్లీలో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి రూ.42వేలకోట్ల విలువైన అనేకప్రాజెక్టులను ప్రారంభిం చారు. దీనితోపాటు పీఎం ధనధాన్య కృషియోజన పథకాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో కరీంనగర్ పాల డెయిరీప్లాంట్ వద్ద వీక్షించారు. అనంతరం కేంద్రం, జపాన్ ఇంటర్నేష నల్ సంస్థ జికా ఆర్థిక సహకారంతో రూ.90కోట్ల 70లక్షలకుపైగా నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ కర్డ్ ప్లాంట్‌ను కేంద్రమంత్రి సంజయ్ ప్రారంభించారు.



తిమ్మాపూర్ మండలం నల్లగొండలోని కరీంనగర్ డెయిరీప్లాంట్ వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశంలోని 100జిల్లాలను ఎంపికచేసి కోటి70 లక్షల మంది రైతులను అన్నివిధాలుగా ఆదుకొని లాభాలు కలిగించేం దుకు ఈపథకాన్ని అమలు చేయడం హర్షణీయమని అన్నారు. తెలం గాణలో గద్వాల్ నారాయణపేట, నాగర్‌కర్నూల్, జనగాంలో నేటినుంచి ఈ పథకం అమలులోకి వస్తుందని, యేటా 24వేల కోట్ల చొప్పున ఆరు సంవత్సరాలు నిధులను కేటాయిస్తారని చెప్పారు. కష్టపడి కరీంనగర్ డెయిరీని ఈ స్థాయికి చైర్మన్ రాజేశ్వర్‌రావు తీసుకువచ్చారని, అందుకే ఆయనకు డెయిరీ రాజేశ్వర్‌రావు పేరు వచ్చిందని అభినందిం చారు. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ 600మందికి ప్రత్యక్షంగా, 5వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నదని, లక్షమంది పాడిరైతుల నుంచి పాలను కొనుగోలు చేసి వారి జీవితాలకుభరోసా ఇస్తున్న సంస్థ కరీంనగర్ డెయిరీ అని యాజమాన్యాన్ని అభినందించారు. కరీంనగర్ డెయిరీ పనితీరును పరిశీలించి మోదీ ప్రభుత్వం 2021లోనే 3లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు సాయం



తిమ్మాపూర్ మండలం నల్లగొండలో కరీంనగర్ డెయిరీ పెరుగు కేంద్రాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

అందించిందని గుర్తుచేశారు. ఈరోజు ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజనలో భాగంగా ఎన్‌పీడీడీ, ఎంఅండ్‌బీ, జికా ఆర్థిక సహకారంతో 90కోట్ల 70లక్షల 94వేలతో లక్షా 50వేల లీటర్ల పెరుగు కేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. డెయిరీ ఆస్తులను గతంలో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే తాను కార్పొరేటర్‌గా ఆనాడు డెయిరీ పక్షాన అనేక ఉద్యమాలు చేశానని, మాపై ఆనాడు ఎన్నో కేసులు పెట్టినా లెక్కచేయలేదని సంజయ్ చెప్పారు. మా కార్యకర్తలు ఉద్యమాలు చేసి డెయిరీకి అండగా నిలిచారని అన్నారు. కరీంనగర్ డెయిరీ ఉత్పత్తులను ఆపేందుకు ప్రభుత్వంలోని కొందరు ప్రయత్నిస్తున్నట్లు తనదృష్టికి వచ్చిందని, రాష్ట్ర ప్రభు త్వంతో మాట్లాడుతానని, డెయిరీ ఉత్పత్తులను ఆపొద్దని భరోసా ఇచ్చారు. మరింతగా విస్తరిస్తూ ప్రజలకు సేవలందిం చేలా చూడాలని చైర్మన్ రాజేశ్వర్‌రావును కోరుతూ అన్నివిధాలుగా డెయిరీ అభివృద్ధికి సహకరిస్తానని మంత్రి సంజయ్ హామీ ఇచ్చారు.

చేనేత మగ్గంపై.. వెండి పీతాంబరం

సిరిసిల్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల చేనేత కళాకారుడు వెల్డి హరిప్రసాద్ చేనేత మగ్గంపై పట్టు పీతాంబరం చీరను వినూ త్నంగా ఆవిష్కరించారు. చేనేత మగ్గంపై 60రోజుల పాటు శ్రమించి 362 గ్రాముల వెండిని ఉపయోగించి పట్టు పీతాంబరం చీరను హరిప్రసాద్ నేశాడు. 660 గ్రాములు బరువు ఉండే ఈ చీర దాదాపు రూ లక్ష వరకు ధర పలుకుతోంది. చీరలో బార్డర్ బూటా, మీనా పనులు చేతితో చేశారు. సిరిసిల్లకు చెందిన హరిప్రసాద్ చేనేత మగ్గంపై అనేక ఆవిష్కరణలు చేస్తున్నాడు. గతంలో అగ్గిపెట్టెలో అమరే చీర, దబ్బనంలో దూరే చీర, బంగారంతో పట్టు దారాలను ఉపయోగించి చీరలు నేశాడు.



వెండిపట్టు పీతాంబరంతో నేత కళాకారుడు హరిప్రసాద్

నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

వీణవంక, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గడ్డం శ్రీధర్(52) జీవితంపై విరక్తి చెంది ఒంటిపై పెట్రోలు పోసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీధర్ పది సంవత్సరాలుగా పక్ష వాతంతో బాధపడుతున్నాడు. శుక్రవారం భార్య ఇంట్లో లేని సమయంలో బయటికి వెళ్లాడు. మళ్లీ ఇంటికి రాకపోగా కుటుంబ సభ్యులు వెతికినా ఎక్కడ కనిపించ లేదు. శనివారం చల్లూరు లోని గుట్టబోరు బావి పొదలలో సగం కాలిపోయిన మృతదేహం కనిపించగా తన భర్త మృతదేహమని గుర్తించిన భార్య పోలీసు లకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

చెరువు కాదు.. మురుగు..

- మురికి నీటిలో మునిగి గ్రామస్థుడి నిరసన..

చిగురుమామిడి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన వ్యక్తి వీధిలో నిలిచిన మురుగునీటిలో మునిగి వినూత్నంగా నిరసన తెలిపాడు. వివరాల్లోకి వెళితే.. చిన్నముల్కనూరు గ్రామంలోని దుర్గమ్మ గుడి వద్ద కొన్నిరోజులుగా మురుగునీరు నిలిచిపోయింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకో వడం లేదు. విసిగివేసారిన గ్రామానికి చెందిన వంగల రవి అనేవ్యక్తి అధికారుల తీరుకు నిరసనగా శనివారం అదేమురికినీటిలో మునిగి నిరసన తెలియ జేశాడు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కొన్నిరోజులుగా తమ వీధిలో మురికినీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. మురుగునీటి నుంచి వచ్చే దుర్వాసనను భరించలేక పోతున్నాం. దోమలు వృద్ధి చెంది వ్యాధులు వస్తాయని ఆందోళన చెందున్నాం. ఈవిషయాన్ని అనేకసార్లు గ్రామపంచాయతీ సిబ్బందికి చెప్పినా పట్టించుకున్న నాథుడు లేడు. అధికారుల్లో చలనం రావాలని ఇలా మురుగునీటిలో మునిగినిరసన తెలిపాను. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని మురికినీటిని తొల గించాలి. లేనిపక్షంలో ఇదే మురికినీటిలో ఆత్మహత్య చేసుకుంటానని అన్నాడు. రవి తెలియజేసిన నిరసనకు కాలనీవాసులు పూర్తి మద్దతు పలికారు.



మురికి నీటిలో మునుగుతున్న వంగపల్లి రవి

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

చొప్పదండి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): చొప్పదండిలోని హెచ్‌పీ పెట్రోలు పంపు సమీపంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ఆటోను ఢీకొన్న ఘటనలో ఆటోలోని ముగ్గురికి గాయాలు అయ్యాయి. వెంటనే 108కు సమాచారాన్ని అందించగా సిబ్బంది క్షతగాత్రులను చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారు మండలం లోని చిట్యాలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు.

రాజన్న, భీమన్న ఆశీస్సులతో లోక కల్యాణం..

- టెంపుల్ సిటీగా వేములవాడ అభివృద్ధి
- రాబోయే వంద ఏళ్లు భక్తులు ఇబ్బందులు లేకుండా చర్యలు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- భీమేశ్వర ఆలయంలో ఆర్జిత సేవలు ప్రారంభం

వేములవాడ కల్చరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజన్న, భీమన్నల ఆశీస్సులతో లోకకల్యాణం జరగాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న ఆలయవిస్తరణ అభి వృద్ధిలో భాగంగా శనివారం ఉద యం ఆయన రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈవోతో కలిసి భీమన్న ఆల యంలో కోడెమొక్కును చెల్లించు కున్నారు. శ్రీభీమేశ్వర, శ్రీనగరేశ్వర స్వామి వారి ఆలయాల్లో ఏర్పాటు చేసిన పలు ఆర్జితసేవలను ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ఈవో రమాదేవి, ఆర్డీవో రాధాబాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయా నికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రాజన్న ఆలయంలో జరుగుతున్న పనుల నేపథ్యంలో స్వామివారికి ఏకాంత సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. రానున్న మరో వంద సంవత్సరాల వరకు భక్తులక ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈనెల 19న శృంగేరి పీఠాధి పతి విదిశేఖర భారతిశర్మస్వామి వేములవాడకు రాను న్నారని, శ్రీస్వామి వారిని దర్శించుకుని పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, ఏఈవోలు శ్రవణ్‌కుమార్, అశోక్, శ్రీనివాస్, జయకుమారి కాంగ్రెస్ నాయకులు రొండి రాజు, కనికరపు రాకేష్, సంద్రగిరి శ్రీనివాస్, నిత్యానందరావు, నాగం కుమార్, పిల్లి కనుకయ్య, గాలిపెల్లి స్వామి, పాత సత్యలక్ష్మీ ఉన్నారు.



రాజన్న దర్శనానికి వస్తున్న ఆది శ్రీనివాస్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

భీమేశ్వర స్వామివారి ఆలయంలో కోడెమొక్కు.

వేములవాడ భీమేశ్వర స్వామివారి ఆలయంలో శని వారం కోడెమొక్కులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వ హించి కోడెమొక్కులను ప్రారంభించారు.

భక్తుల దర్శనాలు నిలిపివేత..

వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల్లో భాగంగా రాజన్న ఆలయంలో భక్తుల దర్శనాలను నిలిపివేసి భీమన్న ఆలయంలోకి మార్చుతు న్నట్లు ఆలయాధికారులు ఒక ప్రక టనలో వెల్లడించారు. రాజన్న ఆలయంలో నిర్వహించే కోడె మొక్కులు, అభిషేకము, పలురకాల పూజలను శ్రీ భీమేశ్వర ఆలయంలో జరుగు తాయన్నారు. రాజన్న ఆలయంలో ఆదివారం ఉదయంనుంచి దర్శనాలు ఉండవని అధికారులు పేర్కొన్నారు.

సందడిగా మారిన భీమన్న ఆలయం

వేములవాడ భీమేశ్వర ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిలో భాగంగా సంప్రదాయం ప్రకారం శనివారం భీమన్న ఆల యంలో ఆర్జిత పూజల కార్యక్రమాలను ప్రభుత్వ విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమన్న ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భీమన్న దర్శనం కోసం భక్తులు క్యూలైన్‌లో బారులుతీరారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయాధికారులు ఉచిత ప్రసాదాన్ని అందజేశారు.

నిత్యకల్యాణానికి పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు..

వేములవాడ రాజన్న ఆలయ కళాభవన్‌లో నిర్వహించే నిత్య కల్యాణాలను నిత్యాన్నదానసత్రం భవనం పైఅంతస్థు లోకి మార్చారు. ఈ సందర్భంగా శనివారం నిత్యకల్యాణానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై భక్తులతో మాట్లాడారు. భక్తులకు ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులకు సూచించారు.



భీమన్న ఆలయంలో కోడె మొక్కులను ప్రారంభిస్తున్న విప్ ఆది శ్రీనివాస్



భీమన్నను దర్శించుకుంటున్న భక్తులు

988 మందికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్

- ఎన్నికల కోడ్‌కు బ్రేక్, లబ్ధిదారుల్లో ఆనందం

కరీంనగర్ రూరల్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్‌కు బ్రేక్ పడడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఇటీవల ప్రభుత్వం కరీంనగర్ నియోజకవర్గానికి 3500 ఇళ్ల మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. ఇంతలోనే స్థానిక ఎన్నికల కోడ్‌తో ఆవేదనకు గురయ్యారు. కొన్ని గ్రామాల్లో ఇళ్లను కూల్చి ప్రొసీడింగ్‌ల కోసం ఎదురు చూశారు. చివరికి ఈనెల ఒకటో తేదీన ప్రభుత్వం కరీంనగర్ రూరల్ మండలానికి 988 ఇళ్లకు ప్రొసీడింగ్‌లను అందజేసింది. కోడ్ అమలు లోకి వస్తుందనే నేపథ్యంలో కాంగ్రెస్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు,


నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు

గ్రామాల కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు ప్రొసీడింగ్‌లను అందజేశారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 3411 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇళ్ల మంజూరు కోసం ఎదురు చూశారు. ఎట్టకేలకు జాబితా విడుదలవడంతో ఆనందరం వ్యక్తం చేశారు. మొత్తం కరీంనగర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 1081 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా 988మందికి ప్రొసీడింగ్‌లు వచ్చాయి. చామనపల్లిలో 142, చేగుర్తి 111, చెర్లబూత్కూర్ 199, దుబ్బపల్లి 34, ఎలబోతారం 65, ఫకీర్‌పేట 34, ఇరుకుల్ల 53, జూబ్లీనగర్ 48, మందులపల్లి 21, మొగ్దుంపూర్ 132, నగునూర్ 168, నల్లగుంటపల్లి 24, తహెర్ కొండాపూర్ 30 మందిని అర్హులుగా గుర్తించారు. కాగా ప్రభుత్వం మళ్లీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహిస్తుందోనని, కోడ్ అమలులోకి రాక ముందే ముగ్గు పోసేందుకు లబ్ధిదారులు సిద్ధమవుతున్నారు.

● సంక్షిప్తంగా..

తిమ్మాపూర్: మండలంలోని రామకృష్ణ కాలనీలో ఇటీవల ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఇనుకొండ స్వప్న, తుర్పాటి రాజు, కిన్నెర హరిలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం అభినందించారు. అనంతరం పోలంపల్లికి చెందిన పలువురు బీజేపీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు జగదీశ్వరాచారి, నాయకులు గడ్డం అరుణ్ పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని కనగర్తికి చెందిన బీజేపీసీనియర్ నాయకుడు మట్ట పవన్‌రెడ్డి శనివారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజ య్‌కుమార్‌ను కరీంనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, ఘనంగా సన్మానించారు.

కరీంనగర్ టౌన్: దీపావళి పండుగ సమీపిస్తున్నందున నగరంలోని దళిత హిందూ శ్మశానవాటికల్లో దళితులు దీపావళి రోజున ప్రత్యేక పూజలు చేసుకునేందుకు వీలుగా అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తిచేయాలని మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.

చిగురుమామిడి: బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతిగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంపై బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపు కోవడం సిగ్గుచేటన్నారు. బాండారుపల్లి రాజు, బీసీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిలువేరు రాజేష్ కుటుంబానికి మిత్రులు శనివారం రూ.52వేలు ఆర్థిక చేయూతనందించారు.

శంకరపట్నం: గ్రామాలాభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఏనుగుల అనిల్ అన్నారు. శనివారం మండలంలోని కన్నాపూర్‌లో ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ చొరవతో ఎంపీ నిధుల నుంచి వేసిన బోర్‌ను ఆయన ప్రారంభించారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ఇల్లందకుంట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ అన్నారు. శనివారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడులో మార్నింగ్ వాక్‌లో భాగంగా సైబర్ నేరాలపై ప్రజలకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమాన మన్నారు. అనంతరం గ్రామస్థులు ఉత్సా హంగా స్పందించి 5సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.60వేలు అందించారు. రెండ్రోజుల్లో ఏర్పాటు చేస్తామని సీఐ తెలిపారు.

సన్‌షైన్ ఆస్పత్రిలో 100 మందికి ఉచిత డయాలసిస్

సుభాష్‌నగర్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని సన్‌షైన్ ఆస్పత్రిలో వంద మందికి ఉచితంగా డయాలసిస్ చేయనున్నామని, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలు ఈ నెల 13 నుంచి వివరాలు నమోదు చేసుకోవాలని ఆస్పత్రి సీఈవో డాక్టర్ సురేష్ తెలిపారు. శనివారం ఆస్పత్రిలో ఉచిత డయాలసిస్‌పై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వందమందికి ఈ సేవలు అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అనంతరం ఐఎంఏ ఎతిక్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ వంద మందికి ఉచితంగా డయాలసిస్ సేవలు అందించడమంటే ఎంతో ఖర్చుతో కూడుకు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు

న్నదన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, కార్యదర్శి డాక్టర్ మహేశ్ మాట్లాడుతూ డాక్టర్ సురేష్ పేదలకు సేవ చేసేందుకు చేపట్టిన కార్యక్రమం హర్షనీయమన్నారు.

అల్ఫోర్స్‌లో వరల్డ్ ఎక్స్పో-2025



ఆవిష్కరణలను పరిశీలిస్తున్న నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో శనివారం వరల్డ్ ఎక్స్పో-2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక అవగాహన అవసరమని, వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించాలనుకునే వారికి కొత్త ఆవిష్కరణలు దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచంలోని దేశాల గురించి అవగాహన కల్పించే విధంగా విద్యార్థులకు కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేదార్నాథ్ ఆలయంలో మైలారం మల్లికార్జునస్వామి ఆలయ కమిటీ పూజలు

గన్నేరువరం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మైలారం మల్లిఖార్జునస్వామి ఆలయం గుట్ట చుట్టూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన గిరిప్రదక్షణలో ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయాల నిర్మాణం జరుగుతున్నది. ఇందులో భాగంగా మొదటగా శివ యంత్రాన్ని రుద్రంతో పూజించి ఆలయ ప్రతిష్ఠతకు కేదార్నాథ్ దేవాలయ ప్రధాన అర్చకులను మైలారం మల్లిఖార్జునస్వామి పుణ్యక్షేత్రానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేదార్నాథ్ ఆలయ ప్రధాన అర్చకుడు మాట్లాడుతూ కేవలం ఆరునెలలు మాత్రమే కేదార్నాథ్ ఆలయంలో శివడు భక్తులకు దర్శనం ఇస్తుంటే మైలారం మల్లిఖార్జునస్వామి ఆలయంలో ఏడాది పొడవునా దర్శనం ఉండడం భక్తుల అదృష్టమని అభినందించి ఆలయ ప్రతిష్ఠకు తప్పక వస్తానని చెప్పినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రధానఅర్చకుడు మామిడాల నాగసాయి శర్మ, ఆలయ కమిటీచైర్మన్ వారాల పర్శరాములు ఉన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

కరీంనగర్ కల్చరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): యజ్ఞవరాహస్వామిక్షేత్రంలో 39వ బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శనివారం ఉదయం ధ్వజారోహణం, చతుర్దశ కలశ స్నపనం, సాయంత్రం ఎదుర్కోలు, అగ్ని ప్రతిష్ఠ, హిరణ్యాక్ష సంహారలీల నిర్వహించారు. రాత్రి శేషవాహనంపై శ్రీవారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. సర్వవైదిక సంస్థానం మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.


ధ్వజారోహణం చేస్తున్న వేదపండితులు

రోడ్డుకు మరమ్మతు

గంగాధర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూరుగుపల్లి పరిధిలోని బొమ్మకంటిపల్లి రోడ్డు ఇటీవల వర్షాలకు కోతలకు గురవగా, గుంతలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయగా శనివారం టిప్పర్లతో మట్టిని పోయించి మరమ్మతు చేయించారు. కాంగ్రెస్ నాయకులు దూళం శ్రీనివాస్, వీరేశం, సాగి అజయ్‌రావు, నర్సింగరావు, అంజయ్య, పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని రామచంద్రపురం


రోడ్డుపై మట్టి చదును చేస్తున్న ట్రాక్టర్

నుంచి గుండి వెళ్లే ప్రధానరహదారిపై పది రోజుల క్రితం పెద్దగుంత ఏర్పడింది. శనివారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు లంక మల్లేశం శ్రమదానంతో గుంతను పూడ్చి వేశారు.

అర్థరైటీస్‌ను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం

సుభాష్‌నగర్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): అర్థరైటీస్‌ను నిర్లక్ష్యం చేస్తే నడవలేని స్థితికి చేరి ప్రమాదకరంగా మారుతుందని మెడికవర్ ఆసుపత్రి అర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రాకేష్ అన్నారు. వరల్డ్ అర్థరైటిస్ డే సందర్భంగా శనివారం మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలిదశలో అర్థరైటిస్ గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే కీళ్ల దెబ్బ తినడం నివారించవచ్చన్నారు. వ్యాధి ముదిరితే మోకీళ మార్పిడి ఆపరేషన్(జాయింట్ రిప్లేస్‌మెంట్) చేసుకోవాలన్నారు. ఈ ఆపరేషన్ పూర్తిగా సురక్షితమని తెలిపారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, క్రిటికల్ కేర్ వైద్యుడు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మనోజ్ పాల్గొన్నారు.

'మానేరు' అనంతరెడ్డికి ఘన స్వాగతం

కరీంనగర్ టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అమెరికా పర్యటనకు వెళ్లి శనివారం స్వదేశానికి తిరిగి వచ్చిన మానేరు విద్యాసంస్థల అధినేత కడారి సునీత అనంతరెడ్డి దంపతులకు మానేరు విద్యాసంస్థల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. 20 రోజులపాటు అమెరికాలో అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసి చార్లెట్ నగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మవేడుకల్లో పాల్గొని తిరిగి వచ్చారు. శనివారం పాఠశాలలో విద్యార్థులు అనంతరెడ్డి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఎదుట గుంత

మానకొండూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్‌లోని ఎస్‌బీఐకి వెళ్లేందుకు సిబ్బంది, వినియోగదారులు సర్కస్ ఫీట్లు తప్పడం లేదు. రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నా బ్యాంకు అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడడంతో ఆదర్శనగర్‌లో వర్షం నీరు, మురికినీరు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్‌బీఐ ముందు ఎక్స్‌కవేటర్‌తో మట్టిని తోడి మురుగునీరు వెళ్లేలా చేయించారు. మట్టితోడడంతో ఏర్పడిన గుంతతో బ్యాంకు వెళ్లేందుకు దారి లేకుండాపోయింది. తాత్కాలికంగా ఏర్పాటుచేసిన నిచ్చెన పైనుంచే రెండునెలలుగా వినియోగదారులు, బ్యాంకు సిబ్బంది బ్యాంకుకు వెళుతున్నారు. బ్యాంకు అధికారులు గానీ, గ్రామపంచాయతీ సిబ్బందిగానీ స్పందించాలని, పక్కా నిర్మాణం చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.


మానకొండూర్‌లోని ఎస్‌బీఐ ఎదుట తవ్విన గొయ్యి

అన్నప్రసాద వితరణ అభినందనీయం



నిర్వాహకులను అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వీక్లీ మార్కెట్‌లో 200 వారాల పాటు ప్రతీ శనివారం అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమని శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (సుడా) చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వీక్లీ మార్కెట్‌లో మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటెబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని, తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ట్రస్టు చైర్మన్, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ తాడ వీరారెడ్డి, కార్యదర్శి మతిన్, ఉపాధ్యక్షులు పెద్ది వేణు, వసీం, అహ్మద్, కోశాధికారి టి.కరుణాకర్, సంయుక్త కార్యదర్శి ఎన్.వేణు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓటు చోరీపై సంతకాల సేకరణ

కరీంనగర్ అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణాలు, గ్రామాల్లో ఓటు చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను వాడకూడదని పేపర్ గ్లాస్ బదులుగా గాజు గ్లాస్‌లు, స్టీల్ గ్లాసులు వాడాలని చెప్పారు. మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు వెన్నం రజిత, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు పద్మ, నాయకులు సుశీల, జిల్లా ఉపాధ్యక్షులు హసీనా, స్వరూప జిల్లా



మాట్లాడుతున్న మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి

మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పుష్పలత, పద్మ, స్వప్న, రాజేశ్వరి, రాధ, రజిత, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌ఏతో ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనం


బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్న తపస్ నాయకులు

భగత్‌నగర్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ పరిధిలోని 21 గ్రామాలకు 17శాతం హెచ్‌ఆర్‌ఏ అమలు చేయడంలో ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని తపస్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కట్ట రాజేశ్వర్, అన్నమనేని తిరుపతిరావు అన్నారు. శనివారం హెచ్‌ఆర్‌ఏ రావడానికి కృషి చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ సమీపంలోని ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇంటి అలవెన్స్ హెచ్‌ఆర్‌ఏ 11 శాతం నుంచి 17 శాతానికి పెంపొందించడానికి కలెక్టర్‌తో మాట్లాడి ఉత్తర్వులు జారీ చేయించారన్నారు. ఇంకా ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో 23 గ్రామాలకు 17 శాతం హెచ్‌ఆర్‌ఏ వర్తించాల్సి ఉందన్నారు. కేంద్ర మంత్రి చొరవ చూపి ఉత్తర్వులు ఇప్పించాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో ఓరుగంటి కరుణాకర్, కె.హరిచరణ్, రాచమల్ల పవన్‌కుమార్, బొద్దుల సత్యనారాయణ, బుర్ర నాగరాజు, వెంకటేశ్వర్లు, వనపర్తి అంజయ్య, గాజంగి రాజేశ్వర్, గుగులోతు భారతి, జ్యోతి, స్రవంతి నీలాకుమారి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

(5వ పేజీ తరువాయి)

ఇన్‌చార్జిగా నియమిస్తారని పార్టీలో ప్రచారం జరుగుతున్నది. పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన బొమ్మ శ్రీరాంచక్రవర్తి నియోజకవర్గంలో మద్దతుగా ఉంటూ వస్తున్నారు. ఆయన తన సీనియార్టీని గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వాలని పొన్నం వద్ద ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్న అధికారంలో లేనపుడు పార్టీ కోసం పనిచేసిన నేపథ్యం ఉన్న తనకు ప్రమోషన్ ఇచ్చి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా అవకాశం ఇవ్వాలని సమాచారం. రాహుల్‌గాంధీ టీం సభ్యుడిగా వివిధ ఎన్నికల్లో, వివిధ అంశాల్లో తెరవెనక సభ్యుడిగా పనిచేస్తూ సేవలందిస్తున్న రుద్ర సంతోష్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నట్లు సమాచారం. ఆయన జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు చెబుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తనకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతున్నారని తెలిసింది. అధ్యక్ష పదవి వీలుకాని పక్షంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పద విని ఆయన ఆశిస్తున్నట్లు పార్టీవర్గాలు అంటున్నాయి. గతంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా పని చేసిన ఆకారపు భాస్కర్‌రెడ్డి డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు తెలిసింది.

రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌కు అల్ఫోర్స్ విద్యార్థులు

కరీంనగర్‌టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): భగత్‌నగర్ అల్ఫోర్స్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్‌డ్రామా ఫెస్టివల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. శనివారం రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎల్.అక్షంతరెడ్డి, వై.అక్షర, కె.అనిబికా, వై.హర్షిత్, కె.యశ్వంత్‌ను విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌తో ప్రభుత్వం చెలగాటం

హుజూరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్‌తో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమడుతోందని బీసీ ఆజాద్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్లో చదివే 25వేల పైగా విద్యార్థులకు సంబంధించి రూ.180కోట్ల బకాయిలు ప్రభుత్వం రెండేళ్లుగా విడుదల చేయడం లేదని తెలిపారు.

గంగాధర: బెస్ట్ అవైలెబుల్ స్కూల్ పిల్లల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి కళ్యాణ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని వివేకానంద విద్యా లయంలో బెస్ట్ అవైలెబుల్ స్కూల్ పిల్లల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు.

అచీవర్స్‌లో మై యాక్టివిటీ డే

గణేశ్‌నగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో మై యాక్టివిటీ డే శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సీహెచ్ వెంకటే శ్వర్లు, ప్రిన్సిపాల్ సీహెచ్ పల్లవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన ఎంతో పటిష్ఠంగా ఉండాలని, దాని ద్వారానే విద్యార్థులు ఉన్నత చదువులో రాణించగలుగుతారని అన్నారు.

ఎంఈవోకు సన్మానం

కరీంనగర్‌స్పోర్ట్స్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల విద్యాధికారి మురళీ నాయక్‌ను పద్మనగర్ ఇండస్ట్రియల్ వాకర్స్ అసోసియేషన్, మంకమ్మతోట రాజీవ్ పార్క్ వాకర్స్ సభ్యులు శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా 14 డివిజన్ మాజీ కార్పొరేటర్ దిండిగల మహేష్ మాట్లాడుతూ మురళీ నాయక్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన కాలంలో బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు విశేష కృషి చేశారన్నారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేష్ రెడ్డి, జనగాం తిరుపతి రావు, రోకండ్ల రాజగోపాల్, పుల్లూరి రమేష్, రవికుమార్, ఎన్నం సంపత్, నామ రమేష్, మనోహిత్, హార్నీ శ్రీనివాస్ హోటల్ రాజు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

కరీంనగర్ టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలో సంక్షేమ ట్రస్టు కపిల్ కుటీర్ శిశు సంరక్షణ కేంద్రంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నగరంలోని వివిధ సంరక్షణ కేంద్రాల్లోని బాలబాలికలకు ఆటల పోటీలను నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి, సిడబ్ల్యూసీ చైర్‌పర్సన్ శ్రీరామోజు ధనలక్ష్మి, డీసీపీవో పర్వీన్, సంరక్షణ కేంద్రం ఉపాధ్యక్షుడు వకులా రాజారెడ్డి, పీవో పూదరి శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ ఆవుల సంపత్‌యాదవ్ పాల్గొన్నారు.

కరీంనగర్ స్పోర్ట్స్: స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ సాగర్ పాల్గొన్నారు.

దొగ్గలి స్వరూపకు బెస్ట్ లెక్చరర్ అవార్డు

గణేశ్‌నగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌కు చెందిన దొగ్గలి స్వరూప బెస్ మన ఫౌండేషన్ 2025 బెస్ట్ లెక్చరర్ అవార్డు అందుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అవార్డు ప్రదానం చేశారు. ఆమె రాజన్న సిరిసిల్లలోని చిన్నబోనాల సాంఘిక గురుకుల కళాశాలలో మ్యాథ్స్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. విద్యారంగంలో ఆమె సేవలను గుర్తించి అవార్డుకు ఎంపి చేశారు.

రైతుల అభివృద్ధి కోసం ధన ధాన్య కృషి యోజన

భగత్‌నగర్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): దేశంలో వెనుకబడిన జిల్లాల్లో రైతుల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించారని చింతకుంట ఆదర్శ రైతు ఉత్పత్తిసంస్థ ఎండీ న్యాలమడుగు శంకరయ్య అన్నారు. శనివారం ప్రధాని నరేంద్ర మోదీ ధన్య ధాన్య కృషి యోజన పథకాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు ఉత్పత్తి సంస్థ ఎండీ న్యాలమడుగు శంకరయ్య మాట్లాడారు. దేశ వ్యాప్తంగా వంద జిల్లాల్లో ఈ పథకం ద్వారా ఆరు సంవత్సరాల పాటు ఏటా 960 కోట్ల రూపాయలను రైతుల అభివృద్ధి కోసం కేంద్రం రుణాలు అందిస్తుందన్నారు. కొత్తపల్లి కన్వీనర్ బండ కిషన్‌రెడ్డి, కో-కన్వీనర్ చిట్యాల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌ఏ పరిధి పెంపుపై పీఆర్టీయూ హర్షం

కరీంనగర్ టౌన్, డిసెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థకు 8 కిలో మీటర్ల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల హెచ్‌ఆర్‌ఏను 17శాతానికి పెంచడంపై పీఆర్టీయూ జిల్లాశాఖ హర్షం వ్యక్తం చేసింది. ఇందుకోసం పీఆర్టీయూ 18 నెలలపాటు కృషిచేసిందని, చివరకు కలెక్టర్ 21 గ్రామాల్లోని ఉద్యోగులకు సిటీ హెచ్‌ఆర్‌ఏ వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొంది. పీఆర్టీయూ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్

కరీంనగర్ టౌన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలో శనివారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చందా సుధాకర్, ఉపాధ్యాయులుగా వోరం వీరేశం, మాణిక్యరావు లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా పాల్తెపు సుధాకర్, కోశాధికారిగా అంబటి రవీందర్‌రాజు, జాయింట్ సెక్రెటరీలుగా కోట రాంరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నలువాల రాజేందర్, పీఆర్వోగా ముప్పిడి భాస్కర్‌రెడ్డి, ముఖ్య సలహాదారుగా ఆకుల ప్రకాశ్, కార్యవర్గసభ్యులుగా గుర్రాల శ్రీనివాస్, మంద అంజిరెడ్డి, ఐల నర్సింహాచారి, రాజమౌళి, కునాడి రాంరెడ్డి ఎన్నికయ్యారు.

బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా జంపాల భూపతి

సైదాపూర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సైదాపూర్ మండలాధ్యక్షుడిగా వెన్నేపల్లి గ్రామానికి చెందిన జంపాల భూపతిని శనివారం జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్యగౌడ్ నియమించారు. భూపతికి నియామకపత్రం అందజేశారు.